

భారత అంతరిక్ష చరిత్రలో 'శుభా'గమనం


సూర్య

www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 23 జులై 2025


పేజీలు 8




# నోటిఫికేషన్‌లు వస్తున్నాయి...

# మరి మీరు సిద్ధమేనా...?

APPSC జనరల్ స్టడీస్ ★ క్విజ్ ★ వీక్లీరౌండప్




జాగ్రఫీ

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి




పాలిటీ



ఉద్యోగ సమాచారం

## పోటీ పరీక్షల ప్రత్యేకం

# నోటిఫికేషన్‌లు వస్తున్నాయి... మరి మీరు సిద్ధమేనా...?

మనం అనుకున్నది జరగాలంటే ఒకటి, కష్టపడాలి. రెండు, కొద్దిగా అదృష్టం కావాలి. నా దృష్టిలో అదృష్టం ఎలా వస్తుందంటే, నిరంతరం కష్టపడుతూ పోతే అదృష్టం వస్తుంది. అంతేగాని పెళ్ళిళ్ళ సీజన్‌లో మాత్రమే వంట మాస్టర్‌లుగా మారతాము అంటే కుదరదు. అనుభవం కావాలి. చేసే కష్టంలో కంటిన్యుటీ ఉండాలి.

కానీ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే మనవారు సీజనల్ ప్రిపరేషన్ చేయటం వల్లే వస్తున్నదంతా కష్టం మరియు నష్టం. పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యి ఒక జాబ్ కొట్టాలంటే కుదురుగా కూర్చోవాలి. నిరాశావాదం నుండి దూరం జరగాలి. చదవాలి. నోటిఫికేషన్‌లు ఎనకా ముందూ అవుతాయి. కానీ వస్తాయి. మరిమన సంసిద్ధత ఎంత? చూసుకోవాలి. జాబ్ లేకపోతే అది ప్రైవేట్ అయినా సర్కారీ జాబ్ అయినా లేకపోతే రేపొద్దున మనకి అన్నం ఎవడూ పెట్టడు. మనం వస్తున్నాం అంటే ఆవల పక్కన ఫోన్ స్విచ్ఛాఫ్ అవుతుంది. అంటే నా ఉద్దేశ్యం ఒకరిపై ఆధారపడాలి కదా! ఒంట్లో సత్తువ ఉంది. వయసు ఉంది. కుదురుగా కూర్చొని చదవడానికేమయింది? సబ్జక్టుల ప్రిపరేషన్‌లో సోషల్ మీడియా, ఫ్యాకల్టీ సహాయం తీసుకోండి. ఇపుడు మీకు లభించే మంచి అవకాశం ఇది.

**నోటిఫికేషన్‌లు వస్తాయి.....**

ఏదో ఒక నోటిఫికేషన్ వస్తూనే ఉంటుంది. ఒక దానికే స్టిక్ ఆన్ అయి ఉంటే కష్టం అవుతుంది కదా! ముందు మన దగ్గర కాఫీ పౌడర్, పంచదార,నీళ్ళు, స్టవ్ ఉంటే మంచి కాఫీ తయారవుతుంది. అలాకాక అసలు సబ్జక్టు చదవకుండా పోటీ పరీక్షలకి సిద్ధం కావడం ఆత్మవిశ్వాసం కాకపోవచ్చు.

**ఆంధ్రప్రదేశ్ జాబ్స్ :**

ఎస్సీ వర్గీకరణ తర్వాత మొదటి నోటిఫికేషన్‌గా డిఎస్సీ వచ్చింది. అనంతరం ఇప్పుడు 691 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ జాబ్స్‌కి ప్రకటన వెలువడింది. ఏదో ఒక భర్తీ ప్రక్రియ ప్రభుత్వాల నుండి జరుగుతూనే ఉంది. త్వరలో ఎండోమెంట్ గ్రేడ్–3 మరియు 150 పోస్టులతో గ్రూప్ వన్ రానుంది. ఈ రెండు నోటిఫికేషన్‌లకి కూడా పెద్దగా సమయం పట్టక పోవచ్చు. ప్రిపేరయి ఉండాలి. ఎంతగా అంటే రేపు పరీక్ష పెట్టినా రాయగలగాలి. అంతేగాని ఉద్యోగ ప్రకటనలు వస్తాయంటారా? వస్తే ఎన్ని వస్తాయి? ప్రిపరేషన్‌కి సమయం ఇస్తారా? అనుకుంటూ కూర్చుండిపోతే పుణ్యకాలం కాస్త అయి పోతుంది. ఒక పరీక్ష జరిగితే కామన్ సబ్జక్టులు

**పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యి ఒక జాబ్ కొట్టాలంటే కుదురుగా కూర్చోవాలి. నిరాశావాదం నుండి దూరం జరగాలి. చదవాలి... నోటిఫికేషన్‌లు ఎనకా ముందూ అవుతాయి. కానీ వస్తాయి. ... మరి మన సంసిద్ధత ఎంత? చూసుకోవాలి. ఒక సంవత్సరమో లేదా రెండు సంవత్సరాలలో కష్టపడి చదువుకోండి. ఉద్యోగ ప్రకటనలూ వస్తాయి. ఉద్యోగాలూ వస్తాయి.**



కొన్ని ఉంటాయి. వాటిలో మనం నిష్ణాతులు కావటానికి కొంత సమయం పడుతుంది. హరీ బరీ చదువులు వద్దు. లోతయిన విశ్లేషణ అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో ఇపుడున్న ప్రభుత్వం ఖచ్చితంగా ఈ నాలుగేళ్ళలోపల ఒకటీ లేదా రెండు గ్రూప్–2 నోటిఫికేషన్‌లు ఇస్తుంది. ఇచ్చిన చరిత్ర గతంలో ఉంది. కనుక ఇదే ఫీల్డ్‌లో కొనసాగాలంటే మాత్రం ప్రిపరేషన్ తప్పనిసరి. ఇంకా ప్లాన్ బి ఉంటే మంచిది. అటుగా కూడా వెళ్ళిపోండి. ప్రైవేటు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు అంటూ రెండు వైపులా ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఉంది.

**తెలంగాణా జాబ్స్ :**

హైదరాబాద్‌లో బోలెడన్ని ప్రైవేట్ జాబ్స్ ఉంటాయి. కానీ సర్కారీ నౌకరీనే కావాలంటే మాత్రం కొద్దిగా కష్టపడి చదవాల్సి ఉంది. ఎస్సీ వర్గీకరణ విషయం తెలంగాణాలో కూడా ఒక కొలిక్కి వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వానికి నోటిఫికేషన్‌లు ఇవ్వటంపై స్పష్టమైన అభిప్రాయం ఉంది. ఎందుకంటే గత ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోవటానికి నిరుద్యోగం ఫ్యాక్టర్ బలంగానే పనిచేసింది. కనుక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా ఉద్యోగ ప్రకటనలు ఇస్తుంది. అవి ఇవాళనా లేక రేపా? అనేది కాదు, ఖచ్చితంగా కొన్ని ఉద్యోగ ప్రకటనలు అయితే వస్తవి. మీరు సబ్జెక్టును చదివి పెట్టుకుంటే మంచిది. వ్యాపారానికి పెట్టుబడి కావాలి. కష్టం కూడా పెట్టాలి. సర్కారీ కొలువుకు కష్టం పెడితే చాలు కదా. జీవితం చివరి వరకు సర్కారీ నౌకరీ మీతోనే ఉంటుంది కదా! ఆవేశాలు ఉంటాయి. నోటిఫికేషన్లు ఆలస్యం అవుతున్నాయి. కానీ మనం వ్యక్తిగతంగా ఏమీ చేయలేము కదా! మనం చేయవలసినది ఏమంటే వ్యక్తిగతంగా చదువుకోవటమే. నా మాట విని సీరియస్‌గా చదవుకోండి. నోటిఫికేషన్‌లు అవే వస్తాయి. సర్కారీ నౌకరీపై కూసుంటారు. మేమనుకున్నామా? మాకు సర్కారీ కొలువు వత్తదని. రాలే! అలాగనే చదువుకుంటూ పోవాలే. రేపటిరోజున మీ మండలానికే మీరు తెహసిల్దార్‌గా వెళ్ళి బాధ్యతలు చేపడతారేమో? ఎవరు చూశినారు? రేపేమిటో తెలియదు కనుక ఆశావాదంతో చదువుకోవాలి.

ఇరు తెలుగు రాష్ట్రాల ఉద్యోగార్థులకి నేను చెప్పేది ఒక్కటే ముచ్చట. ఒక సంవత్సరమో లేదా రెండు సంవత్సరాలలో కష్టపడి చదువుకోండి. ఉద్యోగ ప్రకటనలూ వస్తాయి. ఉద్యోగాలూ వస్తాయి. రైల్వే ఉద్యోగాలూ, బ్యాంక్ ఉద్యోగాలుకు కూడా దరఖాస్తు చేయండి. అవి కూడా చాలా మందికి వస్తున్నాయి. నేను చెప్పేదొక్కటే ప్రిపరేషన్ అనేది గంగానదిలా సజీవంగా ఉండాలి. తద్వారా మీరు జాబ్ కొట్టి మీ జీవితాన్ని సస్యశ్యామలం చేసుకోగలరు.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# భారత అంతరిక్ష యాత్రికులు

యాక్సియం–4 మిషన్ ద్వారా భారత అంతరిక్ష రంగ చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు శుభాంశు శుక్లా. ఆయన కంటే ముందు మన దేశానికి సంబంధించి ఐదుగురు అంతరిక్ష యాత్రలు చేపట్టారు. వారిలో రాకేశ్ శర్మ భారతీయుడు. మిగతా నలుగురు భారత మూలాలున్న వ్యక్తులు. ఆ ఐదుగురి రోదసీ యానానికి సంబంధించిన వివరాలు..



**1.రాకేశ్ శర్మ:**

భారత 'వైమానిక దళానికి చెందిన ఈయన.. రోదసి లోకి వెళ్లిన 138వ హ్యోమగామిగా, తొలి భారతీ యుడిగా చరిత్ర సృష్టించారు. భారతదేశానికి చెందిన "భారత అంతరిక్ష పరిశోధన సంస్థ" (ISRO), రష్యాకు చెందిన "సోవియట్ స్పేస్ ప్రోగ్రామ్" (ఇంటర్ కాస్మోస్) సమన్వయ కార్యక్రమ మైన ఈ యాత్ర సాల్యూట్–7 రోదసీ స్టేషనులో 8 రోజుల పాటు కొనసాగింది. 1984 ఏప్రిల్ 2న సోవియట్ యూనియన్‌కు చెందిన సోయజ్ టి11 వ్యోమనౌకలో రోదసిలోకి వెళ్లారు. ఈయాత్రలో ఆయన 7 రోజుల 21గంటల40 నిమిషాలపాటు అంతరిక్షంలో గడిపారు.

**2.కల్పనా చావ్లా**

కల్పన చావ్లా భారతదేశంలో పుట్టిన మొదటి మహిళా అంతరిక్ష యాత్రికురాలు. రెండుసార్లు అంతరిక్షయాత్ర చేశారు. ఆమె 1997లో మొదటి సారి అంతరిక్ష యానం చేశారు. రెండో అంతరిక్ష మిషన్ STS-107 కోసం 2003లో వెళ్లారు, కానీ తిరిగివచ్చే సమయంలో కొలంబియా స్పేస్ షటిల్ పేలిపోయింది. అందులో ఆమె సహా ఏడుగురు అంతరిక్షయాత్రికులు మరణించారు.

**3.సునీతా విలియమ్స్**

సునీతా విలియమ్స్ భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి. ఈమె తండ్రి దీపక్ పాండ్య గుజరాత్ నుంచి అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. 2006, 2012, 2024లో అంతరిక్ష యాత్రలు చేశారు. రోదసిలో ఏకంగా 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ చేసిన ఘనత సునీతా విలియమ్స్ సొంతం. అలాగే ఏడుసార్లు స్పేస్‌వాక్‌లో పాల్గొన్నారు. భారత సంతతి వ్యోమగాముల్లో అత్యధికసార్లు రోదసి యాత్రలు చేసిన అస్ట్రోనాట్ ఆమె గుర్తింపు పొందారు.

**4.రాజాచారి**

ఈయన తండ్రి శ్రీనివాస్ చారి తెలంగాణకు చెందిన వారు. శ్రీనివాస్ ఇంజినీరింగ్ చదివేందుకు అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఆయన కుమారుడు రాజా చారి అమెరికా వైమానిక దళంలో బ్రిగేడియర్ జనరల్‌గా పనిచేసేవారు. 2017లో నాసా వ్యోమగామిగా ఎంపిక య్యారు. అదే ఏడాది నుంచి శిక్షణ మొదలైంది. చంద మామ పైకి యాత్రల కోసం అమెరికా ప్రారంభించిన ఆర్టెమిస్ ప్రాజెక్టు కోసం ఆయన ఎంపికయ్యారు. 2021 నవంబరు 10న ఆయన అంతర్జాతీ య అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు పయనమయ్యారు. నాడు అంతరిక్ష యాత్రకు కమాండర్‌గా వ్యవహరిం చారు. 1981 తర్వాత తొలి మిషన్‌లోనే ఆ ఘనత సాధించిన నాసావ్యోమ గామిగా గుర్తింపు పొందారు. 177 రోజులు రోదసిలో ఉన్నారు. గడిచిన 48 ఏళ్లలో అంతరిక్షంలోకి వెళ్లిన అనుభవం లేని వ్యక్తి నాసా మిషన్‌కు నేతృత్వం వహించడం ఇదే మొదటిసారి (స్పేస్ ఎక్స్ క్రూ–3 మిషన్). ఈయన డిఫెన్స్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్, మెరిటోరియస్ సర్వీస్ మెడల్, ఏరియల్ అచీవ్‌మెంట్ మెడల్, ఎయిర్ ఫోర్స్ కమెండేషన్ మెడల్, ఎయిర్ ఫోర్స్ అచీవ్‌మెంట్ మెడల్, ఇరాక్ క్యాంపెయిన్ మెడల్, కొరియన్ డిఫెన్స్ సర్వీస్ మెడల్, మరియు న్యూక్లియర్ డిటరెన్స్ ఆపరేషన్స్ సర్వీస్ మెడల్ వంటి అనేక అవార్డులు అందుకున్నారు.

**5.శిరీషా బండ్ల**

ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో 1988లో జన్మించారు. చిన్ననాటి నుంచే అంతరిక్షంపై మక్కువ ఎక్కువ. భారత అమెరికన్ ఏరోనాటికల్ ఇంజినీర్‌గా ఎదిగారు. ప్రైవేటు అంతరిక్ష సంస్థ వర్జిన్ గెలాక్టిక్‌లో ప్రభుత్వ వ్యవహారాలు, పరిశోధన కార్యకలాపాల విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన ఆమె 2021 జులైలో వర్జిన్ గెలాక్టిక్ యూనిటీ 22మిషన్‌లో రోదసిలోకి వెళ్లి వచ్చారు. తద్వారా రోదసిలోకి వెళ్లిన భారత మూలాలున్న మహిళల జాబితాలో మూడోస్థానంలో నిలిచారు. అమెరికాకు వలస వెళ్లాక ఆమె పర్డ్యూ విశ్వవిద్యాల యం నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచి లర్స్ డిగ్రీ అందుకున్నారు. 2022 డిసెంబరులో జార్జి వాషింగ్టన్ విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పూర్తి చేశారు.

For Daily Current Affairs
అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
YOU TUBE CHANNEL
99487 50605




# భారత రాజ్యాంగ పరిణామ క్రమం
## బ్రిటిష్ చట్టాలు

**1. 1773 రెగ్యులేటింగ్ చట్టం నాటి బ్రిటన్ ప్రధాన మంత్రి ఎవరు ?**
1. విలియం పిట్ 2. లార్డ్ నార్త్
3. సర్ హకిన్స్ 4. జేమ్స్-1

**2. వారన్ హేస్టింగ్స్ బెంగాల్ గవర్నర్ గా ఎప్పుడు నియమితులయ్యాడు ?**
1. 1772 2. 1774
3. 1773 4. 1775

**3. 1773 రేగ్యులేటింగ్ చట్టం ప్రకారం 1774 లో ఎక్కడ కోర్టును ఏర్పాటు చేసారు.**
1. బెంగాల్ లో 2. మద్రాస్ లో
3. కల కత్తా లో 4. బొంబాయి లో

**4. ద్వంద్వ పాలనను ప్రవేశ పెట్టిన చట్టం ఏది**
1. రెగ్యులేటింగ్ చట్టం - 1773
2. పిట్స్ ఇండియా చట్టం - 1784
3. 1813 చార్టర్ చట్టం
4. 1833 చార్టర్ చట్టం

**5. బొంబాయి ,మద్రాస్ ప్రెసిడెన్సీ ల మరియు మిలటరి ప్రభుత్వాలపై గవర్నర్ జనరల్ కు పూర్తి ఆధిపత్యం కల్పించ బడిన చట్టం ఏది ?**
1.1793 చార్టర్ చట్టం 2. 1853 చార్టర్ చట్టం
3. 1813 చార్టర్ చట్టం 4. 1833 చార్టర్ చట్టం

**6. ఏ చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు పన్నులను విధించడానికి అవి చెల్లించని వారిపై చర్యలను తీసుకునే అధికారాన్ని కల్పించారు ?**
1. 1793 చార్టర్చట్టం
2. 1813 చార్టర్ చట్టం
3. 1833 చార్టర్ చట్టం
4. 1853 చార్టర్ చట్టం

**7. ఏ చట్టం ప్రకారం బెంగాల్ గవర్నర్ జనరల్ పదవిని భారత గవర్నర్ జనరల్ గా మార్చారు ?**
1. 1813 చార్టర్చట్టం
2. 1833 చార్టర్ చట్టం
3. 1853 చార్టర్ చట్టం
4. 1858 చార్టర్ చట్టం

**8. భారత దేశపు మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఎవరు**
1. వార్న్ హేస్టింగ్స్ 2. విలియం బెంటిక్
3. లార్డ్ దల్హౌసి 4. లార్డ్ కర్జన్

**9. ఏ చట్టం ప్రకారం ఇండియా సివిల్ సర్వీస్ పరీక్షలలో పోటీ పద్ధతిని నిర్వహించారు ?**
1. 1833 చార్టర్ చట్టం
2. 1813 చార్టర్ చట్టం
3. 1853 చార్టర్ చట్టం
4. 1858 చార్టర్ చట్టం

**10. గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా పదవిని వైస్రాయ్ గా మార్చిన చట్టం ఏది ?**
1. 1793 చార్టర్ చట్టం
2. 1853 చార్టర్ చట్టం
3. 1858 చార్టర్ చట్టం
4. 1833 చార్టర్ చట్టం

**11. ఈ క్రింది వారిని సరిగ్గా గుర్తించండి ?**
1. వైస్రాయ్ - గవర్నర్ జనరల్ - బ్రిటన్ రాణి - బ్రిటిష్ కాబినెట్ మంత్రి
2. బ్రిటన్ రాణి - బ్రిటిష్ కాబినెట్ మంత్రి - వైస్రాయ్ - గవర్నర్ జనరల్
3. బ్రిటిష్ కాబినెట్ మంత్రి - వైస్రాయ్ - గవర్నర్ జనరల్ -బ్రిటన్ రాణి
4. వైస్రాయ్ - గవర్నర్ జనరల్ - బ్రిటిష్ కాబినెట్ మంత్రి - బ్రిటన్ రాణి


**12. ఏ చట్టం ద్వారా కేంద్ర శాసన మండలికి బడ్జెట్ ను చర్చించే పద్ధతిని ప్రారంభించారు**
1. 1861 కౌన్సిల్ చట్టం
2. 1892 కౌన్సిల్ చట్టం
3. 1909 కౌన్సిల్ చట్టం
4. 1858 చార్టర్ చట్టం

**13. ఈ క్రింది వాటిని సరిగ్గా పోల్చండి**
1. సివిల్ ప్రోసిజర్ కోడ్ ఎ . 1861
2. ఇండియన్ పీనల్ కోడ్ బి . 1859
3. క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ సి . 1860
1. 1 - సి , 2 -బి , 3 -ఎ
2. 1 -ఎ , 2 - సి , 3 - బి
3. 1 - బి , 2 - సి , 3 -ఎ
4. ఏది కాదు

**14. మహమ్మదియులకు, వ్యాపార వర్గాలకు ప్రత్యేక నియోజక వర్గాలు కల్పించిన చట్టం ?**
1.1909 భారత ప్రభుత్వ చట్టం
2. 1935 భారత ప్రభుత్వ చట్టం
3. 1861 కౌన్సిల్ చట్టం
4. 1892 కౌన్సిల్ చట్టం

**15. మత నియోజక వర్గాల పితామహుడిగా పేరు పొందిన వారు ?**
1. వారన్హేస్టింగ్స్ 2. విలియం బెంటిక్
3. లార్డ్ కానిగ్ 4. లార్డ్ మింటో

**16. భారత దేశంలో బాధ్యతాయుత ప్రభుత్వ ఏర్పాటుకు వీలు కల్పించిన చట్టం ఏది ?**
1. 1909 భారత ప్రభుత్వచట్టం
2. 1919 భారత ప్రభుత్వ చట్టం
3. 1935 భారత ప్రభుత్వచట్టం
4. 1892 కౌన్సిల్ చట్టం




**17. గవర్నర్ జనరల్ కార్య నిర్వాహక మండలిలో సభ్యునిగా ఎన్నికైన మొదటి భారతీయుడు ఎవరు ?**
1. నెహ్రూ
2. రాజగోపాల చారి
3. సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
4. రాస్ బిహారి ఘోష్

**18. బ్రిటిష్ పార్లమెంట్ కు ఎన్నికైన మొదటి భారతీయుడు ఎవరు ?**
1. సురేంద్రనాథ్ బెనర్జీ
2. ఫోరోజ్ షా మెహత
3. గోపాల కృష్ణ గోఖలే
4. దాదాబాయి నౌరోజీ

**19. గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో సభ్యుల సంఖ్యను 4 నుండి 3 కు తగ్గించిన చట్టం**
1. 1784 పిట్స్ ఇండియా చట్టం
2. 1793 చార్టర్ చట్టం
3. 1813 చార్టర్ చట్టం
4. 1833 చార్టర్ చట్టం

**20. భారత దేశ మొదటి వైస్రాయ్ ఎవరు ?**
1. లార్డ్ హార్డింజ్ 2. లార్డ్ కానింగ్
3. విలియంబెంటిక్ 4. వారన్ హేస్టింగ్స్

**21. 1833 చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన లా కమిషన్ మొదటి అధ్యక్షుడు ఎవరు ?**
1. లార్డ్ కానింగ్ 2. చార్లెస్ హుడ్
3. లార్డ్ మెకాలే 4. జనరల్ బుర్గాయిక్

**22. 1919 భారత ప్రభుత్వ చట్టం రాష్ట్ర జాబితాలో ఎన్ని అంశాలను చేర్చింది ?**
1. 47 2. 51 3. 62 4. 50

**23. 1919 భారత ప్రభుత్వ చట్టం రిజర్వుడు విభాగం 28 అంశాలలో ఈ క్రింది వాటిలో ఒకటి లేదు గుర్తించండి ?**
1. విత్తం 2. న్యాయం
3. నీటిపారుదల 4. వ్యవసాయం

**24. ఏ చట్టం మహిళలకు ఓటు హక్కును కల్పించింది**
1.1919 భారత ప్రభుత్వ చట్టం
2. 1909 భారత ప్రభుత్వ చట్టం
3. 1935భారత ప్రభుత్వ చట్టం
4. 1892 కౌన్సిల్ చట్టం

**25. పోర్టు పోలియో విధానానికి చట్టబద్దం కల్పించిన చట్టం ఏది ?**
1. 1892 కౌన్సిల్చట్టం
2.1861 కౌన్సిల్ చట్టం
3. 1858 చార్టర్ చట్టం
4. 1853 చార్టర్ చట్టం

**26. ఏ చట్టం ద్వారా భారత దేశంలో విద్య వ్యాప్తికి ఒకే లక్ష రూపాయలు కేటాయించారు ?**
1. 1833 2. 1813
3. 1793 4. 1853

**27. గవర్నర్ జనరల్ ను భారత దేశ వైస్రాయ్ గా మార్చిన చట్టం ఏది (మొట్టమొదటి వైస్రాయ్ - లార్డ్ కానింగ్)?**
1. 1813 2. 1909
3. 1833 4. 1858

**28. ఏ చట్టం ద్వారా వైస్రాయ్ /గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో తొలి సరి భారతీయులకు అవకాశం కల్పించారు. (దీనిలో చేరిన తొలి భారతీయుడు - సత్యేంద్ర ప్రసాద్ సిన్హా )**
1. 1909 2. 1861
3. 1853 4. 1892

**29. ఏ చట్టం ప్రకారం భారత దేశంలో ఫెడరల్ కోర్టు స్థాపించారు? (దీని మొదటి న్యాయమూర్తి - సర్ మ్యరిస్ గయర్)**
1. 1909 2. 1935
3. 1919 4. 1892

**30. భారత దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ఎప్పుడు ఏర్పరు చేసారు ?. (దీని మొట్ట మొదటి చైర్మెన్ - సర్ రాస్ బార్కార్)**
1. 1926 2. 1920
3. 1924 4. 1922

**31. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను ఏ చట్టం ప్రకారం భారత్ లో స్థాపించారు. (మొదటి RBI గవర్నర్ ఒస్బర్న్ స్మిత్, మొదటి భారతీయ RBI గవర్నర్ - CD. దేశ్ ముఖ్)**
1. 1935 2. 1909 3. 1919 4. 1947

**32. కేంద్ర బడ్జెట్ నుండి రాష్ట్ర బడ్జెట్ వేరు చేసిన చట్టం / రాష్ట్ర స్థాయిలో ద్వంద్వ పరిపాలన ప్రవేశపెట్టినచట్టం /భారత హైకమిషనర్ పదవిని ఏర్పాటు చేసిన చట్టం ఏది ?**
1. 1919 2. 1947 3. 1935 4. 1909

**33. సైమన్ కమిషన్ 1927 - 1928 లో భారత దేశంలో మొదట ఏ నగరాన్ని సందర్శించింది? (ఇది 6 సభ్యులతో సర్ జాన్ సైమన్ అధ్యక్షతన ఏర్పడింది)**
1. ఢిల్లీ 2. ముంబాయి
3. లాహోర్ 4. కోల్ కతా

**34. మొదటి రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య ఎంత?(1930 నవంబరు 12 నుండి 1931 జనవరి 19 వరకు లండన్ లో జరిగింది)**
1. 89 2. 78 3. 72 4. 85

**35. ఏ సంవత్సరంలో గాంధీ - ఇర్విన్ చేసుకున్న ఒప్పందం ప్రకారము మహాత్మా గాంధీ రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యారు ?**
1. 1932 2. 1931
3. 1928 4. 1930

**36. 1932 సెప్టెంబర్ లో పూనా ఒప్పందం ఎవరెవరి మధ్యన కుదిరింది ?**
1. గాంధీ - జిన్నా 2. గాంధీ -అంబేద్కర్
3. గాంధీ - ఇర్విన్ 4. గాంధీ - కానింగ్

**37. మోతిలాల్ నెహ్రూ - లేదా నెహ్రూ నివేదిక ఏ సంవత్సరనికి సంభందించింది ?**
1. 1928 2. 1926
3. 1929 4. 1925

**38. మూడు రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరైన వ్యక్తి ఎవరు?**
1. మహాత్మా గాంధీ 2. సరోజినీ నాయుడు
3. నెహ్రూ 4. అంబేద్కర్

**39. భారత వైస్రాయ్ లార్డ్ లిన్ లిత్ గో ఆగష్టు ప్రతిపాదనలు ఏ సంవత్సరం లో చేసారు -ఆగష్టు 8**
. 1. 1940 2. 1939
3. 1941 4. 1938

**40. క్రిప్స్ రాయబారంలో సభ్యుడు కాని వారు (1946 మార్చ్ 11 న నియమించింది) ఎవరు ?**
1. అలెగ్జాండర్ 2. లార్డ్ అట్లీ
3. లార్డ్ పెథిక్ లారెన్స్ 4. సర్ స్టాఫర్డ్ క్రిప్స్

**41. వేవెల్ ప్రణాళిక ఏ సంవత్సరం లో చేసారు?**
1. 1944 2. 1945
3. 1942 4. 1943

**42. 1946 లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో బాబు జగ్జీవన్ రామ్ ఏ శాఖ మంత్రిగా వ్యవహరించారు**
1. విద్య 2. ఆర్థిక
3. హోంమంత్రి 4. కార్మిక

**43. మౌంట్ బాటన్ ప్రణాళిక ఆధారంగా రూపొందించిన చట్టం ?**
1. 1935 2. 1909
3. 1947 4. 1919

**44. DO OR DIE అనే పిలుపును క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా 1942 ఆగష్టు 8న మహాత్మా గాంధీ ఎక్కడ ఇచ్చారు ?**
1. కోల్కతా 2. లక్నో
3. లాహోర్ 4. బొంబాయి

**జవాబులు**
1.3 2.1 3.3 4.2 5.1 6.2 7.2 8.2
9.3 10.3 11.2 12.2 13.3 14.1 15.4 16.2
17.3 18.4 19.1 20.2 21.3 22.2 23.4
24.1 25.2 26.2 27.4 28.1 29.2 30.1
31.1 32.1 33.2 34.1 35.2 36.2 37.1
38.4 39.1 40.2 41.2
42.4 43.3 44.4



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

సూర్య



# భారత అంతరిక్ష చరిత్రలో 'శుభా'గ మననం

**భారత అంతరిక్ష చరిత్రలో ఐఎస్ఎస్‌ను చేరిన తొలి భారతీయుడిగా, అంతరిక్షంలోకి వెళ్ళిన రెండవ భారతీయుడిగా 39 ఏళ్ళ శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. భారత అంతరిక్ష చరిత్రలో ఒక కీలక అంకం దిగ్విజయంగా పూర్తయింది. స్వీయ మానవసహిత అంతరిక్షయాత్ర 'గగన్‌వ్యాన్‌కు మార్గం సుగమమైంది.**

భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో 18 రోజులపాటు గడిపిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు మిగతా ముగ్గురు హ్యోమగాములు క్షేమంగా జులై 15, 2025న భూమికి చేరుకున్నారు. 41 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత పౌరుడొకరు రోదసి యాత్రను పూర్తిచేసుకొన్నారు. ఈ యాత్రలో శుక్లా సాధించిన అనుభవం 2027 కల్లా సాకారం చేసుకోవాలని తలపెట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టుకు ఎంతగానో ఉపకరించనుంది.

భారత వాయుసేన పైలట్, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మే 29వ తేదీన మొదలుకావాల్సిన వారి ప్రయాణం రకరకాల కారణాలతో ఆరుసార్లు వాయిదా పడంది. ఎట్టకేలకు ఏడోసారి ఈ ప్రయోగానికి అన్ని సాంకేతిక విఘ్నాలూ తొలగిపోయాయి. యాక్సియం-4, ఇస్రో, నాసా సంయుక్త మద్దతుతో రూపొందించిన వాణిజ్య అంతరిక్ష నౌక. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), ఉజ్నాన్స్కి-విస్నియెస్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు జూన్ 25న ఫ్లోరిడాలోని అంతరిక్ష కేంద్రం నుంచి నింగిలోకి బయల్దేరారు. జూన్ 25న మధ్యాహ్నం 12.01 గంటలకు ఎలాన్ మస్క్ సంస్థ స్పేస్ ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ఫ్లోరిడాలోని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన కెన్నడి స్పేష్ సెంటర్ నుండి యాక్సియం-4 మిషన్ అంతరిక్షానికి బయల్దేరింది. 28 గంటల సుదీర్ఘ ప్రయాణం అనంతరం 26న విజయవంతంగా ఐఎస్ఎస్‌కు అనుసంధానమైనది. యాక్సియం-4 కమాండర్ పెగ్గి విట్సన్ ఐఎస్ఎస్‌లోకి అడుగు పెట్టారు. ఆమే వెంట గ్రూప్ కెప్టెన్ భారతీయ ఫైటర్ ఫైలెట్ శుభాంశు శుక్లా ...సరి కొత్త చరిత్రను లిఖిస్తూ ఐఎస్ఎస్‌లోకి అడుగు పెట్టాడు. ఐఎస్ఎస్‌లోకి అడుగు పెట్టిన 634 హ్యోమగామిగా ఘనత పొందాడు.

ఈ మిషన్‌ను పెగ్గీ విట్సన్ కమాండ్ చేశారు. శుభాంశు శుక్లా.. పైలట్‌గా సేవలందిస్తారు. స్లావోస్ట్, టిబర్.. మిషన్ స్పెషలి స్టులుగా వ్యవహరించారు. 28 గంటల ప్రయాణం తర్వాత.. 26న వారి యాక్సియం-4 వ్యోమనౌక ఐఎస్ఎస్ అనుసంధానమైంది. ఐఎస్ఎస్‌లోకి వెళ్లగానే దేశం మొత్తం విజయగర్వంతో ఉప్పొంగిపోయింది. సంబరాలు 'నింగి'నంటాయి.

అంతరిక్షంలోకి వెళ్ళిన వెంటనే "కమాల్ కీ రైడ్ థీ", (అద్భుతమైన జర్నీ) అంటూ హిందీలో తన ఆనందాన్ని పంచుకున్నారు.

జూన్ 28న శుభాన్షు శుక్లా భారత ప్రధాని నరేంద్ర మోడితో వీడియో లింక్ ద్వార మాట్లాడారు. ఇక్కడినుంచి మన దేశం చాలా పెద్దదిగా, ఎంతో గొప్పగా కనిపిస్తోంది. అంతరిక్షం నుంచి భూమి కూడా దేశాల ఎల్లలన్నవే లేకుండా ఎటు నుంచి చూసినా నిండుగా, 'వసుధైక కుటుంబం'లా కనువిందు చేస్తోంది. భూగోళమంతా మన ఇల్లుగా, అన్ని దేశాల ప్రజలందరం సమస్త మానవాళికీ ప్రాతినిధ్యం వహిస్తున్నామని మనసుకు తోస్తోంది" అని వివరించారు.

ఐఎస్ఎస్‌లో ఉన్నంతకాలం శుభాన్షును 'శుక్స్' అనే సంకేత నామంతో పిలిచారు. యాక్సియం-4 వ్యోమ నౌకకు కూడా వ్యోమగాములు నలుగురూ గ్రేస్ అని పేరు పెట్టుకున్నారు.

యాక్సియం-4 మిషన్లో పాల్గొంటున్న నలుగురు వ్యోమగాముల తోపాటు 'జాయ్' అనే ఐదు అంగుళాల బొమ్మను కూడా 'జీరో జీ ఇండికేటర్‌గా పంపిస్తున్నారు. అంటే.. జీరో గ్రావిటీ (శూన్యస్థితి) ఇండికేటర్ అని అర్థం.

ఐఎన్ఎస్‌లో ఉన్న 18 రోజుల్లో శుభాన్షు శుక్లా బృందం భూమి చుట్టూ 310 ప్రదక్షిణలు చేసింది. 300కు పైగా సూర్యోదయాలను, సూర్యాస్తమయాలను చూసింది. మొత్తం 13 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించింది. 1.3 కోట్ల కిలోమీటర్లంటే... భూమికి, చంద్రుడికి మధ్య ఉన్న దూరానికి 33 రెట్ల దూరంతో సమానం

యాత్ర లక్ష్యాలను పూర్తిచేసుకున్న యాక్సియం-4 వ్యోమగాములు జూలై 14 సాయంత్రం డ్రాగన్ వ్యోమనౌకలో శుభాంశు బృందం తిరుగు పయనమైంది. సాయంత్రం స్పేస్ ఎక్స్‌కు చెందిన డ్రాగెన్ గ్రేస్ వ్యోమనౌకలో తిరుగు ప్రయాణ మయ్యారు. వ్యోమ నౌకల తిరుగు ప్రయాణం మరీ ప్రమాదకరమైనది. వేగంగా దూసుకొచ్చే స్పేస్‌షిప్ భూవాతా వరణంలోకి ప్రవేశిం చగానే చోటు చేసుకునే ఘర్షణలోంచి తీవ్రస్థాయి లో ఉష్ణం ఉత్పన్న మవుతుంది.

కల్పనా చావ్లాతో పాటు మరో ఆరుగురు వ్యోమగాములను నింగి నుంచి నేలపైకి తీసుకొస్తూ భగ్గున మండిపోయిన 'కొలంబియా'ను గుర్తుచేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు జలదరిస్తుంది. దశలవారీగా రాకెట్లను మండించడం ద్వారా వేగాన్ని తగ్గించుకొని భూవాతావరణం లోకి ప్రవేశించింది. చివరలో పారాచూట్ల ద్వారా వేగాన్ని మరింత కట్టడి చేసుకొని భారత కాలమానం ప్రకారం మంగళ వారం మధ్యాహ్నం 3.01 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా లోని శాన్‌డీగో తీర సమీపంలో తీరానికి చేరువలో పసిఫిక్ మహాసముద్రంలో క్షేమంగా శుభాంశు మరో ముగ్గురు వ్యోమగా ములు దిగారు. స్థానికంగా అది రాత్రి సమయం కావడంతో శక్తిమంతమైన లైట్ల వెలుగులో సహాయ బృందాలు బోట్ల సహాయంతో వ్యోమనౌకను చేరుకున్నాయి. దాన్ని వెలికితీసి స్పేస్‌ఎక్స్‌కు చెందిన రికవరీ నౌక 'షానన్' పైకి చేర్చాయి. అనంతరం డ్రాగన్ వ్యోమనౌక తలుపును తెరిచి.. వ్యోమగాములను బయటకు తెచ్చాయి. ఆ నలుగురితో కూడిన డ్రాగన్ క్యాప్సుల్స్ (పేరు గ్రేస్) నుంచి

తొలుత మిషన్ కమాండర్ పిగ్గీ వాట్సన్ వెలుపలికి వచ్చారు. అనంతరం శుక్లా, ఉజ్నాన్స్కీ, టిబోరో కపు క్యాప్సూల్స్ నుంచి అభివాదం చేస్తూ బయటకు వచ్చారు. 20 రోజుల పాటు రోదసిలోని భారరహిత స్థితికి అలవాటుపడ్డ వ్యోమగాములు తిరిగి భూ గురుత్వాకర్షణ శక్తికి అనుగుణంగా సర్దుబాటు చేసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. వారు నిలబడటానికి, నడవడానికి స్పేస్‌ఎక్స్ సిబ్బంది సాయపడ్డారు. వ్యోమగాములకు నౌకలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం హెలికాప్టర్‌లో తీరానికి తరలించారు. భూవాతావరణ పరిస్థితులకు అలవాటు పడటానికి వీరు ఏడు రోజులు పునరావాస శిబిరంలో గడుపుతారు. ఆగస్ట్17న భారత్‌కు వస్తారని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు.



"నా దేశవాసులారా.. నమస్కారం. 41 సంవత్సరాల తర్వాత మనం రోదసిలోకి మళ్లీ చేరుకున్నాం. ఇదో గొప్ప ప్రయాణం. ప్రస్తుతం మేము భూకక్ష్యలో సెకనుకు 7.5 కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతున్నాం. నా భుజాలపై భారత త్రివర్ణ పతాకంఉంది. అది నేనిక్కడ మీ అందరి తోనూ ఉన్నానని చెబుతోంది. ఐఎస్ఎస్ దిశగా ఇది నా ప్రయాణానికి ప్రారంభం మాత్రమే కాదు, భారతదేశ మానవసహిత రోదసియాత్రకు నాంది కూడా"

-రోదసి నుంచి శుభాన్షు శుక్లా

## 60 శాస్త్రీయ అధ్యయనాలు

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు గడిపిన వ్యోమగాములు దాదాపు 60 శాస్త్రీయ అధ్యయనాలు, కార్యకలాపాలు చేశారు. ఈ మిషన్‌లో అమెరికా, భారతదేశం, పోలాండ్, హంగేరీ, సౌదీ అరేబియా, బ్రెజిల్, నైజీరియా, యూఏఈ, యూరప్ దేశాలు సహా 31 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. 60 శాస్త్రీయ అధ్యయనాలు, కార్యకలాపాలు 18 రోజుల్లో దాదాపు వాటిలో ఏడు భారతదేశ పరిశోధకులు ఎంపిక చేసినవి. (ఇందుకోసం ఇస్రో 500 కోట్లు చెల్లించినది.) ఇందులో భారత్‌కు సంబంధించిన 7 ప్రయోగాలను శుక్లా నిర్వహించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో సూక్ష్మ గురుత్వాకర్షణ శక్తిపై శుక్లా చేపట్టిన ప్రయోగాలు- భావి పరిశోధన లకు అత్యావశ్యకమైన సమాచారాన్ని క్రోడీకరించడంలో కీలక మైనవి! భారత అంతరిక్ష పరిశోధనకు విలువైన అనుభవాన్ని అందించాయి. భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం మరియు భూమిపై జీవానికి ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో శుక్లా అనేక శాస్త్రీయ ప్రయోగాలు చేశారు.

భారత్ రూపొందించిన ఏడు మైక్రోగ్రావిటీ ప్రయోగాలను నిర్వహించారు. వాటిలో పెసలు, మెంతి విత్తనాలు వర్షంలేని ప్రాంతాలలో పండే అరుదైన పంటలు. ఈ గింజలను ధార్వాడ ఐఐటీ, వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం సూచనతో చేశారు.

ఐఎస్ఎస్‌లో భారరహితస్థితిలో నీటి తీరుతెన్నులను వివరించే ఒక ప్రయోగాన్ని శుక్లా ప్రదర్శించారు. శుక్లా చేసిన ప్రయోగాలన్ని మన భారతీయ శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా తయారు చేసిన ఉపకరణాల తోనే చేశారు. వీటి వివరాలు..

- అంతరిక్షంలో ఆహారం, ఆక్సిజన్ మరియు జీవ ఇంధనాలు వంటి ముఖ్యమైన జీవనాధార అంశాలను ఉత్పత్తి చేయడంలో సూక్ష్మ శైవలాల వినియోగాన్ని అన్వేషించడం.
- సూక్ష్మ శైవలాలు (మైక్రో ఆల్గే)పై భారరహిత స్థితి ప్రభావం, స్పేస్ రేడియేషన్ ప్రభావాన్ని అంచనా వేసే ప్రయోగం. ఎందుకంటే సూక్ష్మ శైవలాలను అంతరిక్ష ప్రయోగాల్లో ఆక్సిజన్ ఉత్పత్తికి ఉపయోగిస్తారు. అలాగే మైక్రో ఆల్గేను పోషకాలు అధికంగా గల ఆహారంగా పరిగణిస్తారు. రోదసిలో ఈ సూక్ష్మ శైవలాల ఆర్ఎన్ ఏలో, ప్రొటీన్లలో, జీవరసాయన చర్యల్లో ఎలాంటి మార్పులు జరుగుతున్నాయో ఈ పరిశోధనలో భాగంగా అధ్యయనం చేస్తారు.
- మయోజెనిసిస్ అధ్యయనం. అంతరిక్షంలో కండరాల కణాలు ఎలా ప్రవర్తిస్తాయో మరియు గురుత్వాకర్షణ లేకపోవడం వాటి పెరుగుదల మరియు నిర్మాణాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడం.
- మైక్రో గ్రావిటీలో కంప్యూటర్ తెరలను ఎక్కువగా వాడడం వల్ల వ్యోమగాములపై పడే శారీరక, బౌద్ధిక ప్రభావాలపైన పరిశోధనలు.
- కండరాల క్షీణత పరిశోధన: అంతరిక్షంలో కండరాలు ఎలా కుంచించుకు పోతాయి మరియు బలహీన పడతాయి అని అర్థం చేసుకోవడం.
- సైనోబాక్టీరియా వృద్ధి అధ్యయనం: అంతరిక్షంలో కార్బన్ మరియు నైట్రోజన్ రీసైక్లింగ్‌లో సైనోబాక్టీరియా ఎలా సహాయపడుతుందో విశ్లేషించడం.
- టార్డిగ్రేడ్‌ల భారతీయ జాతిపై అధ్యయనం టార్డిగ్రేడ్‌ల తీవ్ర మనుగడ సామర్థ్యాలకు కారణమైన జన్యువులను గుర్తించడం. ఈ టీం అంతరిక్షంలో మానవ ఆరోగ్య నిర్వహణ లాంటి ప్రయోగాలు చేసింది.
- డయాబెటిక్ నియంత్రణ, క్యాన్సర్ చికిత్సలో కొత్త మార్గాలపై పరిశోధనలు నిర్వహించారు.

### అంతరిక్ష యాత్ర సంక్షిప్త సమాచారం

| అంశం | సమాచారం |
| --- | --- |
| మిషన్ పేరు | యాక్సియం-4 మిషన్ |
| మిషన్ ప్రారంభం | జూన్ 25, 2025 |
| హ్యోమగాములు | శుభాంశు శుక్లా (భారత్), పెగ్గీ విట్సన్ (నాసా అంతరిక్ష మిషన్ మాజీ కమాండర్- అమెరికా), స్లావోస్ట్ ఉజ్నాన్స్కి -విస్నీవ్స్కి (పోలండ్), టిబర్ కపు (హంగరీ) |
| తిరుగు ప్రయాణం | జులై 14, 2025 |
| భూమికి చేరిన తేదీ | జులై 15, 2025 |
| ప్రయాణ కాలం | 18 రోజులు |
| ప్రయాణ దూరం | 96.5 లక్షల కిలోమీటర్లు |
| చేసిన ప్రయోగాలు | 60 (భారత్ ఆధ్వర్యంలోచేసిన ప్రయోగాలు- 7) |
| స్ప్లాష్‌డౌన్ లొకేషన్ | కాలిఫోర్నియాలోని శాన్‌డీగో తీర సమీపంలో తీరానికి చేరువలో పసిఫిక్ మహాసముద్రంలో |



**అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్**
**శ్రీ సాయి కోచింగ్ సెంటర్, కోదాడ,**
**సూర్యాపేట (జిల్లా),**
**99487 50605**

# డియస్సీ గ్రూప్-1, 2, జె.ఎల్ జాగ్రఫీ





## ముఖ్య సమాచారం (పట్టికలు)

**ప్రాంతాలు - ప్రాముఖ్యత**

- సియాచిన్ – గులాబీల ప్రదేశం
- పాండిచ్చేరి – భారతదేశం యొక్క చిన్న ఫ్రాన్స్
- సాగర మాతా – ఆకాశ దేవత
- కోమోలంగ్మా – ప్రపంచతల్లి
- పిర్ పంజల్ – దేవుని (గాడ్స్) లోయ
- షిల్లాంగ్ పీఠభూమి – డెక్కన్ పీఠభూమి యొక్క అవుట్ పోస్ట్
- పెన్నా నది – రాయలసీమ యొక్క జీవనాడి
- చిత్రకూట్ జలపాతం – ఇండియన్ నయాగార జలపాతం
- నర్మదా నది – మధ్యప్రదేశ్ యొక్క జీవనాడి
- టేకు కలప – కలపలలో రారాజు
- మాంచెస్టర్ ఆఫ్ ఇండియా – అహ్మదాబాద్
- మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా – కోయంబత్తూర్
- మాంచెస్టర్ ఆఫ్ నార్త్ ఇండియా – కాన్పూర్
- మాంచెస్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ – విశాఖపట్నం
- మాంచెస్టర్ ఆఫ్ తెలంగాణ – సిరిసిల్ల
- తిమ్మమ్మ మర్రిమాను – కదిరి
- పేదల ఊటీ – తలకోన
- శ్రీశైలంతూర్పు ద్వారం – త్రిపురాంతక ఆలయం
- విజయనగరానికి గుండెకాయ – గంటస్తంభం
- వీసాల బాలాజీ ఆలయం – చిలుకూరు బాలాజీ ఆలయం
- తెలంగాణ తిరుపతి – కురుమూర్తి ఆలయం
- తెలంగాణ 2వ తిరుపతి – మన్యంకొండ దేవాలయం
- ఆంధ్ర కాశ్మీర్ – అరకు
- తెలంగాణ కాశ్మీర్ – ఆదిలాబాద్
- తెలంగాణా ఊటీ – అనంతగిరి గుట్ట
- ఆంధ్ర ఊటీ – హార్సీ్ల కొండలు
- ప్రపంచంలోనే అతిపెద్ద రాతి నంది – లేపాక్షి

**తెలంగాణ రాష్ట్రంలో జిఐ టాగ్ పొందిన ఉత్పత్తులు :**

- పోచంపల్లి ఇక్కత్ 2005
- కరీంనగర్ యొక్క సిల్వర్ ఫిలిగ్రీ 2007
- చెరియాల్ పెయింటింగ్స్ – 2008
- నిర్మల్ టాయ్స్ & క్రాఫ్ట్స్ – 2009
- నిర్మల్ ఫర్నిచర్ – 2009
- హైదరాబాద్ హలీమ్ – 2010
- పెంబర్తి మెటల్ క్రాఫ్ట్ – 2010
- గద్వాల్ చీరలు – 2012
- సిద్దిపేట్ గొల్లభామ చీరలు – 2012
- నారాయణపేట్ చేనేత చీరలు – 2013
- పుట్టాపాకా టెలియా రుమల్ – 2015
- బనగానపల్లె మామిడి – 2017
- ఆదిలాబాద్ డోక్రా – 2018
- వరంగల్ డ్యూరీలు – 2018
- నిర్మల్ పెయింటింగ్స్ – 2019
- తాండూరు కందిపప్పు – 2022
- లక్క గాజులు, హైదరాబాద్ – 2024
- వరంగల్ చపాటా మిరపకాయ – 2025
- తెలంగాణ కోసం 19వ జిఐ ట్యాగ్ దరఖాస్తును బాలానగర్ సీతాఫలం కోసం దాఖలు చేసారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిఐ టాగ్ పొందిన ఉత్పత్తులు :**

**హస్తకళలు :**

- ఉప్పాడ జమ్దానీ చీరలు – క్లిష్టమైన చేనేత నేత పద్ధతులకు పేరుగాంచబడ్డాయి.
- వెంకటగిరి చీరలు : వాటి చక్కటి కాటన్ ఫాబ్రిక్ మరియు సాంప్రదాయ డిజైన్లకు ప్రసిద్ధి.
- మంగళగిరి చీరలు మరియు బట్టలు : వారి ప్రత్యేకమైన నేత శైలి మరియు సహజ రంగుల ఉపయోగం కోసం ప్రసిద్ధి చెందారు
- ధర్మవరం చేనేత పట్టీ చీరలు మరియు పావడాస్ – వారి గొప్ప పట్టు మరియు శక్తివంతమైన రంగుల కోసం జరుపుకుంటారు.
- శ్రీ కాళహస్తి కలంకారి – వస్త్ర పెయింటింగ్ యొక్క సాంప్రదాయ రూపం.
- కొండపల్లి బొమ్మలు – చెక్క బొమ్మలు క్లిష్టమైన వివరాలతో రూపొందించబడ్డాయి.
- మచిలీపట్నం కలంకారి – శ్రీ కాళహస్తి కలంకారి నుండి భిన్నమైన వస్త్ర పెయింటింగ్ యొక్క మరొక శైలి.
- బుడితి బెల్ & బ్రాస్ మెటల్ క్రాఫ్ట్ – బుడితి గ్రామం నుండి ప్రత్యేకమైన మెటల్ క్రాఫ్ట్.
- ఆంధ్రప్రదేశ్ తోలు బొమ్మలు : తోలు బొమ్మలను ఉపయోగించి తోలుబొమ్మల రూపం.
- బొబ్బిలి వీణ – పనస చెట్టు కలప నుండి రూపొందించినసాంప్రదాయ సంగీత వాయిద్యం.
- ఉదయగిరి చెక్క కత్తులు – ప్రత్యేకమైన చెక్క కత్తులు.
- దుర్గి రాతి శిల్పాలు – క్లిష్టమైన డిజైన్లతో రాతి శిల్పాలు.
- ఏటి కొప్పాక బొమ్మలు – లక్క పూత గల చెక్క బొమ్మలు.
- అలగడ్డా రాతి శిల్పం – రాతి శిల్పాలు.
- నరసాపూర్ క్రోచెట్ లేస్ ఉత్పత్తులు – నరసాపూర్ నుండి క్రోచెట్ లేస్ ఉత్పత్తులు.

**ఆహార ఉత్పత్తులు :**

- తిరుపతి లడ్డు
- గుంటూరు సన్నం మిరపకాయ – ఒక నిర్దిష్ట కన్నీటి చిల్లీకి ప్రసిద్ధి చెందినది.
- బందర్ లడ్డూ – బందర్ పట్టణం నుండి ఒక తీపి ట్రీట్



- బనగానపల్లె మామిడి –ఒక ప్రసిద్ధ మామిడి రకం. దాని తీపి మరియు రుచికి ప్రసిద్ధమైనది.
- ఆత్రేయపురం పూతరేకులు – బియ్యం మరియు బెల్లంతో చేసిన తీపి తినుబండారం.
- అరకు వ్యాలీ అరబికా కాఫీ – అరకు లోయలో పెరిగిన కాఫీ బీన్స్

**రైల్వే జోన్ యొక్క అన్ని ప్రధాన కార్యాలయాలు :**

1. దక్షిణ రైల్వే – చెన్నై
2. సౌత్ ఈస్ట్ రైల్వే – కోల్‌కత్తా
3. సౌత్ సెంట్రల్ – సికింద్రాబాద్
4. ఆగ్నేయ మధ్య రైల్వే – బిలాస్‌పూర్
5. నైరుతీ రైల్వే – హుబ్లీ
6. తూర్పు రైల్వే – కోల్ కత్తా
7. తూర్పు మధ్య రైల్వే –హాజీపూర్
8. తూర్పు తీరం – భువనేశ్వర్
9. పశ్చిమ రైల్వే – ముంబై
10. సెంట్రల్ రైల్వే – ముంబై
11. ఉత్తర రైల్వే – ఢిల్లీ
12. నార్త్ సెంట్రల్ రైల్వే – అలహాబాద్
13. వాయువ్యం – జైపూర్
14. పశ్చిమ మధ్య రైల్వే – జబల్పూర్
15. నార్త్ ఈస్ట్ రైల్వే – గోరఖ్‌పూర్
16. ఈశాన్య సరిహద్దు రైల్వే– మాలిగావ్ (గౌహతి)
17. కోల్‌కత్తా మెట్రో –కోల్‌కత్తా
18. సౌత్ కోస్ట్ రైల్వే – విశాఖపట్నం

**వన్యప్రాణి(రక్షణ) చట్టం, 1972**

1. ప్రాజెక్ట్ టైగర్ – 1973
2. ప్రాజెక్ట్ ఎలిఫెంట్ – 1992
3. ప్రాజెక్ట్ ఖడ్గమృగం – 2005
4. ప్రాజెక్ట్ క్రోకడైల్ – 1975
5. ప్రాజెక్ట్ వల్చర్ – 2006
6. ప్రాజెక్ట్ మణిపూర్ థామిన్ – 1979
7. ప్రాజెక్ట్ రెడ్ పాండా – 1966
8. ప్రాజెక్ట్ చిరుత – 2022
9. ప్రాజెక్ట్ డాల్ఫిన్ – 2020
10. ప్రాజెక్ట్ స్నో లియోపార్డ్ – 2009
11. ప్రాజెక్ట్ ఇండియన్ బస్టార్డ్ – 2013
12. ప్రాజెక్ట్ హాంగుల్ – 1970

**భారతదేశంలో మహారత్న హోదా పొందిన కంపెనీలు 14 ఉన్నాయి.**

1. Bharat Heavy Electricals Limited (BHEL).
2. Bharat Petroleum Corporation Limited (BPCL).
3. Coal India Limited (CIL).
4. Gas Authority of India Limited (GAIL).
5. Hindustan Aeronautics Limited (HAL).
6. Hindustan Petroleum Corporation Limited (HPCL).
7. Indian Oil Corporation Limited (IOCL).
8. National Thermal Power Corporation (NTPC).
9. Oil and Natural Gas Corporation Limited (ONGC).
10. Power Grid Corporation of India Limited.
11. Steel Authority of India Limited (SAIL).
12. Power Finance Corporation (PFC).
13. Rural Electrification Corporation Limited (REC).
14. Bharat Electronics Limited (BEL).

**ముఖ్యమైన శిఖరాలు –**

1. ప్రపంచంలో ఎత్తైన శిఖరం – మౌంట్ ఎవరెస్ట్
2. ప్రపంచంలో రెండవ ఎత్తైన శిఖరం – కె2
3. ప్రపంచంలో మూడవ ఎత్తైన శిఖరం – కాంచన గంగ
4. భారతదేశంలో ఎత్తైన శిఖరం – కె2
5. భారతదేశంలో రెండవ ఎత్తైన శిఖరం – కాంచన గంగ
6. దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం – అనైముడి



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ

## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్** (suryaapragna71@gmail.com)**కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

Previovs Paper

# APPSC Group-2 Mains
# జనరల్ స్టడీస్ పేపర్-2

(గత సంచిక తరువాయి)

**సెక్షన్-ఎ ఇండియన్ & ఏ.పి. ఎకానమీ**

**65.** **క్రింది ఖనిజాలను (జాబితా-1) అవి ప్రధానంగా లభించే పాత జిల్లాలతో (జాబితా-2) సరిపోల్చండి.**

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| ఎ. అపటైట్ | 1. పశ్చిమ గోదావరి |
| బి. అస్బెస్టాస్ | 2. నెల్లూరు |
| సి. బాల్ క్లే | 3. విశాఖపట్నం |
| డి. మైకా | 4. కడప |

కోడ్‌లు :
1. ఎ-3, బి-4, సి-1, డి-2
2. ఎ-3, బి-4, సి-2, డి-1
3. ఎ-2, బి-1, సి-3, డి-4
4. ఎ-2, బి-1, సి-4, డి-3

**66.** **ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి క్యాపిటల్ సిటీ ఫేజ్-1కి నిధులు సమకూర్చడానికి అంగీకరించిన అంతర్జాతీయ నిధుల ఏజెన్సీలు ఏవి?**
1. ప్రపంచ బ్యాంకు మరియు ఐఎంఎఫ్
2. ప్రపంచ బ్యాంకు మరియు ఆసియా అభివృద్ధి బ్యాంకు
3. ప్రపంచ బ్యాంకు మరియు జైకా
4. ప్రపంచ బ్యాంకు మరియు యురోపియన్ కమిషన్

**67.** **ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ మరియు వ్యవసాయ పరివర్తన ప్రాజెక్టుకు మద్దతిచ్చే బాహ్య నిధుల ఏజెన్సీ పేరు**
1. ఐఎమ్ఎఫ్ 2. ప్రపంచ బ్యాంకు
3. ఆసియా అభివృద్ధి బ్యాంకు
4. యూరోపియన్ కమిషన్

**68.** **క్రింది నీటిపారుదల ప్రాజెక్టులను (జాబితా-1) వాటికి సంబంధించిన నదులతో (జాబితా-2) సరిపోల్చండి.**

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| ఎ. సోమశిల రిజర్వాయరు | 1. చెయ్యేరు |
| బి. తోటపల్లి ప్రాజెక్టు | 2. పెన్నా |
| సి. అన్నమయ్య ప్రాజెక్టు | 3. మన్నేరు. |
| డి. రాళ్లపాడు | 4. నాగావళి |

కోడ్‌లు :
1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-1, బి-4, సి-3, డి-2
3. ఎ-2, బి-4, సి-1, డి-3
4. ఎ-2, బి-4, సి-3, డి-1

**69.** వాదన (ఎ) - **ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద రైతుల కవరేజ్ సంవత్సరాలుగా పెరుగుతూ వస్తోంది.**

**కారణం(ఆర్) - ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి సంవత్సరాలలో వరదలు, కరువులు మరియు తుఫానుల వంటి విపరీత వాతావరణ సంఘటనల కారణంగా రైతులకు గణనీయమైన పంట నష్టాలు సంభవించాయి.**
1. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు
2. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, కాని (ఆర్) అనేది (ఎ)కి సరైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్) అనేది (ఎ) యొక్క సరైన వివరణ.

**70.** **ఆంధ్రప్రదేశ్‌లోని రైతు బజార్లకు సంబంధించి క్రింది వాటిలో ఏది సరైన ప్రకటన కాదు?**
1. రైతు బజార్లు 1999లో స్థాపించబడ్డాయి.
2. రైతు బజార్ల సమన్వయ అధికారి జిల్లా కలెక్టరు.
3. రైతు బజార్‌ను ఎస్టేట్ అధికారి నిర్వహిస్తారు.
4. రైతు బజార్‌లోని ధరలు టోకు ధరల కంటే 25% ఎక్కువ మరియు స్థానిక రిటైల్ ధరల కంటే 25% తక్కువగా ఉండే లక్ష్యంతో నిర్ణయించబడతాయి.

**71.** **రాష్ట్రీయ గోకుల మిషన్‌లోని గోకుల్ గ్రామ్ ప్రాజెక్ట్ క్రింద పశు ఉత్పత్తి క్షేత్రం (క్యేటిల్ బ్రీడింగ్ ఫారం) ఏర్పాటు చేయబడిన చదలవాడ గ్రామం ఏ జిల్లాకు చెందినది?**
1. గుంటూరు 2. ప్రకాశం
3. నెల్లూరు 4. శ్రీకాకుళం

**72.** **క్రింది ప్రత్యేక ఆర్థిక మండలాలలోని ఉత్పత్తి కేంద్రాలను (జాబితా-1) అవి ఉన్న ప్రదేశాలతో (జాబితా-2) సరిపోల్చండి.**

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| ఎ. దివిస్ లేబొరేటరీస్ లిమిటెడ్ ఫార్మాస్యూటికల్స్ | 1. నెల్లూరు |
| బి. ప్యారీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ - ఫుడ్ ప్రాసెసింగ్ | 2. కొవ్వూరు |
| సి. వైట్ ఫీల్డ్ పేపర్ మిల్స్ లిమిటెడ్ - రైటింగ్ మరియు ప్రింటింగ్ పేపర్ | 3. కాకినాడ |
| డి. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్‌కో) బహుళ ఉత్పత్తులు | 4. విశాఖపట్నం. |

కోడ్‌లు :
1. ఎ-4, బి-3, సి-1, డి-2
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-1, బి-2, సి-4, డి-3
4. ఎ-1, బి-2, సి-3, డి-4




**73.** **క్రింది వాటిలో ఏది ఏపి ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ (4.0), 2024-29 లక్ష్యం కాదు?**
1. రాష్ట్రంలో ఉత్పత్తిని అమెరికన్ డాలర్లు 50 బిలియన్లకు పెంచడం.
2. యుఎస్‌డి 10 బిలియన్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడం.
3. తొలిసారిగా 5 లక్షల మందికి ఉపాధి కల్పన
4. తొలిసారిగా 2 లక్షల వ్యవస్థాపకత సృష్టి.

**74.** **ఎ.పి. పారిశ్రామిక విధానం (4.0), 2024-29 ప్రకారము ఆంధ్రప్రదేశ్‌లోని ఎమ్ఎస్ఎమ్ఇ రంగానికి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది సరైనది కాదు?**
1. ఉద్యమ్ డేటాబేస్ ప్రకారము ఫిబ్రవరి 2024 నాటికి ఎ.పి.లో 9 లక్షల నమోదిత ఎమ్ఎస్ఎమ్ఇలు ఉన్నాయి.
2. ఎమ్ఎస్ఎమ్ఇలలో ఎక్కువభాగం (79%) సేవారంగంలో కేంద్రీకృతమై ఉన్నాయి.
3. ఎ.పి.లో 28 ప్రత్యేక ఎమ్ఎస్ఎమ్ఇ పార్కులు ఉన్నాయి.
4. ఎ.పి. జిఎస్‌డిపిలో ఎమ్ఎస్ఎమ్ఇ రంగం అందించే వాటా 33.5%

**75.** **ఎ.పి. పారిశ్రామిక విధానం (4.0), 2024-29 ప్రకారము క్రింది వాటిలో ఏది ఎ.పి. ప్రభుత్వం పరిశ్రమలకు అందించే ప్రామాణిక ప్రోత్సాహకం కాదు?**
1. డీకార్బనైజేషన్ సబ్సిడీ 6% వరకు
2. భూమి కొనుగోలు మరియు భూమి/షెడ్డు / భవనాల లీజుపై 100% స్టాంప్ డ్యూటీ తిరిగి చెల్లింపు
3. భూమి మార్పిడి పై విధించబడిన రుసుము 100% తిరిగి చెల్లింపు
4. విదేశీ మూలధన పెట్టుబడిలో గరిష్ఠంగా 15% మూలధన సబ్సిడీ

**సెక్షన్-బి**

**సైన్స్ & టెక్నాలజీ**

**76.** **భారతదేశ జాతీయ క్లీన్ ఎనర్జీ ఫండ్ (ఎన్‌సిఇఎఫ్) యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**
1. బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం.
2. పునరుత్పాదక ఇంధన సాంకేతికతలను ప్రోత్సహించడం మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం.
3. శిలాజ ఇంధనాల వినియోగాన్ని పెంచడం
4. అటవీ సంరక్షణ పద్ధతులను మెరుగుపరచడం.

**77.** **నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) కర్తవ్యం.**
1. పారిశ్రామిక కాలుష్య స్థాయిలను పర్యవేక్షించడం
2. వాహనాలకు ఉద్గార ప్రమాణాలను అమలు చేయడం.
3. పర్యావరణ పరిరక్షణ మరియు కాలుష్య నియంత్రణకు సంబంధించిన కేసులను పరిష్కరించడం.
4. నదులలో నీటి నాణ్యతను నియంత్రించడం.

**78.** **కాలుష్య రకాన్ని దాని ప్రధాన మూలంతో సరిపోల్చడం.**

| కాలుష్య రకం | ప్రధానమూలం |
|---|---|
| ఎ. వాయు కాలుష్యం | 1. మురుగు నీరు (సీవేజ్) |
| బి. నీటి కాలుష్యం | 2. పారిశ్రామిక ఉద్గారాలు |
| సి. నేల కాలుష్యం | 3. రసాయన ఎరువుల వాడకం |
| డి. శబ్ద కాలుష్యం | 4. నిర్మాణ కార్యకలాపాలు |

కోడ్‌లు:
1. ఎ-1, బి-2, సి-4, డి-3
2. ఎ-2, బి-1, సి-3, డి-4
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-4, బి-2, సి-1, డి-3

**79.** **భారతదేశంలోని పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాలను పారవేసేందుకు (డిస్పోజల్) క్రింది వాటిలో ఉపయోగించే పద్ధతి ఏది/ఏవి?**
1. కంపోస్టింగ్ (పదార్థములను కప్పి ఎరువు తయారు చేయుట)
2. దహనం
3. ల్యాండ్ ఫిల్లింగ్ (వ్యర్థాలను గుంటలలో పూడ్చడం)
4. పైవన్నీ

**80.** **భారతదేశం యొక్క మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు హ్యాండ్లింగ్ రూల్స్, 2000 యొక్క ప్రాథమిక లక్ష్యం క్రింది వాటిలో ఏది?**
1. వ్యర్థాల విభజనను ప్రోత్సహించడం
2. వ్యర్థాల ఉత్పత్తిని పెంచడం
3. వ్యర్థాల పునర్ వినియోగాన్ని (రీసైక్లింగ్) తగ్గించడం
4. ల్యాండ్ ఫిల్లింగ్‌ను ప్రోత్సహించడం.

**81.** **సాంప్రదాయ వ్యవసాయం కంటే సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రధాన ప్రయోజనం ఏమిటి?**
1. పురుగుమందుల వాడకం పెరుగుదల
2. అన్ని పరిస్థితులలో అధిక పంట దిగుబడి
3. రసాయన వాడకం తగ్గటం మరియు నేల ఆరోగ్యం మెరుగుపడటం.
4. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు పెరగడం.

**82.** **భారతీయ నగరాల్లో వాయు కాలుష్యానికి ప్రధాన మూలం ఏమిటి?**
1. పారిశ్రామిక ఉద్గారాలు
2. వ్యవసాయ పద్ధతులు
3. నివాస వ్యర్థాలను కాల్చడం
4. వాహనాల (ఆటోమొబైల్) ఉద్గారాలు

**83.** **క్రింది వాటిలో ఏది బయో రెమిడియేషన్ పద్ధతికి ఉదాహరణ కాదు?**
1. బ్యాక్టీరియాను ఉపయోగించి చిందిన చమురుని శుభ్రపరచడం.
2. కాలుష్య కారకాలను తొలగించటానికి మొక్కలను ఉపయోగించడం.
3. కలుషితమైన మట్టిని కాల్చడం.
4. సేంద్రీయ వ్యర్థాలను కంపోస్ట్ చేయడం.

**84.** **వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1981 యొక్క ప్రాథమిక ఉద్దేశం ఏమిటి?**
1. గాలి నాణ్యత ప్రమాణాలను నియంత్రించడం.
2. వాహన ఉద్గారాలను నియంత్రించడం
3. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం
4. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం.

**85.** **భారతదేశంలోని ఈ క్రింది ప్రభుత్వ కార్యక్రమా లలో ఏది పారిశ్రామిక ఉద్గారాలను నియంత్రించడానికి ఉద్దేశించబడింది?**
1. స్వచ్ఛ భారత్ మిషన్
2. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఎపి)
3. ప్రధానమంత్రి ఉజ్వల యోజన
4. పునరుజ్జీవనం మరియు పట్టణ పరివర్తన కోసం అటల్ మిషన్ (అమృత్)

**86.** **క్రింది వాటిలో ఏది సాంప్రదాయ కాలుష్య నియంత్రణ పద్ధతులకు ప్రత్యామ్నాయం కాదు?**
1. గ్రీన్ టెక్నాలజీ 2. బయో రెమిడియేషన్
3. కార్బన్ సంగ్రహణ మరియు నిల్వ
4. వ్యర్థాలను కాల్చడం

**జవాబులు :**

**65)1, 66)2, 67)2, 68)3, 69)2, 70)2, 71)2, 72)2, 73), 74)4, 75)4, 76)2, 77)3, 78)2, 79)4, 80)1, 81)3, 82)4, 83)3, 84)1, 85)2, 86)4**

SSC, RRB, APPSC,TGPSC other Competitive Exams

# GEOGRAPHY

## India-Size & Location

- 7thlargest country in the world.
- Situated in the northern hemisphere (8°4'N to 37°6'N and $68^0 7'$E to 97°25?E).
- India lies to the north of the equator between $6^0 44'$ and 37°6'N latitude and $68^0 7'$ and$97^0 25'$east longitude (including the islands).
- Area: 32,87,263 sq. km (2.42% of the world).
- Most populated country in the world (17.5% of the world's population).
- Total land boundary=15.200 km.
- Total Sea boundary = 11,098.81 Km.
- Without islands = 7870.51 Km.

**Border Countries:**

**North-west-**

- Afghanistan and Pakistan
- Indo-Pak border: Radcliffe line
- Pak Afghanistan border: Durand Line

**North**

- China, Bhutan and Nepal
- Indo-China border: McMahon line

**East**


- Myanmar, Bangladesh
- Longest boundary with Bangladesh

**South**

- Sri Lanka
- Separated by Palk Strait & Gulf of Mannar

**Indian Standard Meridian**

- 82°30'E, Mirzapur (UP) India's Standard Meridian.
- Ahead of meantime by 5 hours and 30 minutes.
- **States through which IST Passes:** Uttar Pradesh Madhya Pradesh, Chhattisgarh, Odisha and Andhra Pradesh.
- **Tropic of cancer** (23°30'N) - Gujarat, Rajasthan, MP Chhattisgarh, Jharkhand, West Bengal, Mizoram, and Tripura.
- **Coastal states of India:** 9 (West Bengal, Odisha, Andhra Pradesh,




Tamil Nadu, Kerala, Karnataka, Goa, Maharashtra, and Gujarat).

**States sharing international borders:**

- **Bangladesh-** 5 States: West Bengal, Mizoram, Meghalaya, Tripura, and Assam (4096 km)
- **China-** 4 States and 1 UT: Himachal Pradesh, Uttarakhand, Sikkim, Arunachal Pradesh and Ladakh (3488 km)
- **Pakistan-** 3 States and 2 UTs: J&K, Punjab, Gujarat, Rajasthan and Ladakh (3323 km)
- **Nepal** - 5 States: Uttar Pradesh, Bihar, Uttarakhand, Sikkim, West Bengal (1751km)
- **Myanmar-** 4 States: Arunachal Pradesh, Manipur, Mizoram, and Nagaland (1643 km)
- **Bhutan** - 4 States: Arunachal Pradesh, Assam, Sikkim, and West Bengal (699 km)
- **Afghanistan-** 1 UT: Ladakh (106 km)

**Ten Degree Channel**

- Separates the Andaman Islands from the Nicobar Islands in the Bay of Bengal.
- 150 km wide from north to south and 10 km long from east to west with a minimum depth of 7.3m.

**Nine Degree Channel**

- Separates Minicoy Island from the Lakshadweep archipelago.
- 200 km wide with a depth of 2597 meters.
- Strategic importance: Passage of major merchant shipping between Europe, the Middle East and Western Asia with South-East Asia and the far East.

**Eight Degree Channel**

- Maritime boundary between the Maldives and India.
- Separates the islands of Minicoy and Maldives Traditionally known as Maliku Kandu and Mamale Kandu Divehi.


**Duncan Passage**

- A strait in the Indian Ocean.
- Located in between South Andaman and Little Andaman.
- Also lies within the EEZ of India, protected by the integrated tri-services Andaman and Nicobar Command of Indian Military.
- Width: 48km

## States & Coastal lines

| | |
|---|---|
| Andaman & Nicobar Islands- | 3.083.50 |
| Gujarat | 2,340.62 |
| Tamil Nadu | 1.068.69 |
| Andhra Pradesh | 1,053.07 |
| Maharashtra | 877.97 |
| West Bengal | 721.02 |
| Kerala | 600.15 |
| Odisha | 574.71 |
| Karnataka | 343.30 |
| Goa | 193.95 |
| Lakshadweep Islands | 144.80 |
| Daman and Diu | 54.38 |
| Puducherry | 42.65 |
| **Total** | **11,098.81** |

Pradeep Kumar
Hyderabad



# క్విజ్ భూదాన ఉద్యమం

**1: పోచంపల్లిలో భూదాన ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?**
(ఏ) మహాత్మా గాంధీ
(బి) వినోబా భావే
(సి) జవహర్‌లాల్ నెహ్రూ
(డి) సర్దార్ పటేల్

**2: పోచంపల్లిలో భూదాన ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?**
(ఏ) 1947 (బి) 1950
(సి) 1951 (డి) 1955

**3. వినోబా భావే కమ్యూనిటీ లీడర్‌షిప్ కోసం రామన్ మెగసెసే అవార్డును ఏ సంవత్సరంలో అందుకున్నారు?**
(ఏ) 1951 (బి) 1958
(సి) 1962 (డి) 1982

**4. కమ్యూనిటీ లీడర్‌షిప్ విభాగంలో మొట్టమొదటి రామన్ మెగసెసే అవార్డు గ్రహీత ఎవరు?**
ఏ) మహాత్మా గాంధీ
(బి) జవహర్‌లాల్ నెహ్రూ
(సి) వినోబా భావే
(డి) మదర్ థెరిసా

**5. బూదాన్ ఉద్యమం మొదలయ్యే సందర్భంలో, దళితులు భూమి కోసం ఎదురైనప్పుడు ఎవరు తమ భూమిని విరాళంగా ఇచ్చారు?**
ఏ) ఆచార్య వినోబా భావే
బి) జయప్రకాశ్ నారాయణ్
(సి) వెదిరె రామచంద్రారెడ్డి
(డి) అంబేద్కర్

**6. వినోబా భావే గారు ప్రారంభించిన భూమి దాన ఉద్యమం ఏ పేరుతో ప్రసిద్ధి చెందింది?**
ఏ) గ్రంథ దాన్ ఉద్యమం
(బి) భూదాన్ ఉద్యమం
(సి) అఖిలభారత ఉద్యమం
(డి) భవిష్యత్ శాంతి ఉద్యమం

**7. వినోబా భావే గారు ఎటువంటి జీవన శైలి పాటించారు?**
ఏ) రాజకీయ
(బి) ధనసంపాదన
(సి) సాధు, సాదా జీవితం
(డి) వ్యాపారం

**8. వినోబా భావే గారు ఏ మహాత్ముని శిష్యుడిగా పేరు గాంచారు?**
ఏ) బాల గంగాధర్ తిలక్
(బి) జవహర్ లాల్ నెహ్రూ
(సి) మహాత్మా గాంధీ
(డి) సుభాష్ చంద్ర బోస్

**9. వినోబా భావే గారు ఏ సాంఘిక కార్యక్రమాన్ని గాంధీ మృతికి స్పందనగా ప్రారంభించారు?**
ఏ) స్వచ్ఛ భారత్ ఉద్యమం
(బి) శాంతి యాత్ర
(సి) సర్వోదయ ఉద్యమం



(డి) రైతు ఉద్యమం

**10. వినోబా భావే గారు "జైల్‌కు స్వచ్ఛందంగా వెళ్లిన తొలి సత్యాగ్రహి"గా గుర్తించబడ్డారు. అది ఏ ఉద్యమ సమయంలో?**
ఏ) స్వదేశీ ఉద్యమం
(బి ) అఖిలభారత రైతు ఉద్యమం
(సి) ఖిలాఫత్ ఉద్యమం
(డి) వ్యాసంగిరాహిత్య సత్యాగ్రహం

సరైన సమాధానాలు:
1. (బి) వినోబా భావే
2. (సి) 1951
3. (బి) 1958
4. (సి) వినోబా భావే
5. (సి) వెదిరె రామచంద్రారెడ్డి
6. (బి) భూదాన్ ఉద్యమం
7. (సి) సాధు, సాదా జీవితం
8. (సి) మహాత్మా గాంధీ
9. (సి) సర్వోదయ ఉద్యమం
10. (డి) వ్యాసంగిరాహిత్య సత్యాగ్రహంలి (వ్యాసంగిరాహిత్య సత్యాగ్రహం అంటే స్వచ్ఛమైన, నిస్వార్థమైన ఆత్మశక్తి ద్వారా అన్యాయం, అణచివేత మరియు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడడం. ఇది హింసను పయోగించకుండా, కేవలం సత్యం మరియు న్యాయం కోసం శాంతియుతంగా నిలబడటం. గాంధీజీ ఈ పద్ధతిని భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మరియు ఇతర ఉద్యమాలలో ఉపయోగించారు.)



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జులై 14 - జులై 20**

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన శుభాంశు శుక్లా బృందం సురక్షితంగా భూమిపైకి దిగింది. అమెరికాలో కాలిఫోర్నియా సముద్ర తీరంలో యాక్సియం 4 ల్యాండింగ్ సురక్షితంగా ల్యాండ్ అయింది.
- జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను ఊచకోత కోసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను అగ్రరాజ్యం అమెరికా ఉగ్రసంస్థగా ప్రకటించింది.
- ఉక్రెయిన్ నూతన ప్రధాన మంత్రి గా యూలియా స్విరైడెకో (Yuliia Svyrydenko) నియమితులయ్యారు.
- ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సత్యజిత్ రే పూర్వీకుల ఇంటి కూల్చివేతను బంగ్లాదేశ్ ప్రభుత్వం నిలిపివేసింది.
- బన్హామ్స్ సంస్థ లండన్‌లో నిర్వహించిన వేలంలో గాంధీ అరుదైన ఆయిల్ పెయింటింగ్ రూ.1.76 కోట్లకు అమ్ముడుపోయింది. చిత్రకారిణి క్లేర్ లిగ్టన్ దీనిని గీశారు.
- మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే భారత్, చైనా, బ్రెజిల్‌పై 100 శాతం సుంకం విధిస్తామని నాటో కీలక హెచ్చరికలు జారీ చేసింది. రష్యాతో వ్యాపారం కొనసాగించే దేశాలు ఆర్థికపరమైన ఆంక్షలను ఎదుర్కోవలసి వస్తుందని భారత్, చైనా, బ్రెజిల్‌ని ఉద్దేశిస్తూ నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ పేర్కొన్నారు.
- ఎన్నికల్లో ఓటేసేందుకు కనీస వయోపరిమితిని 16 ఏళ్లకు తగ్గించేందుకు బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయించింది
- రష్యా 50 రోజుల్లోగా ఉక్రెయిన్‌తో యుద్ధవిరమణ ఒప్పందం కుదుర్చుకోకపోతే భారీ ఎత్తున సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు.
- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ కలిసారు. షాంఘై సహకార సంఘం సభ్య దేశాల నేతల్ని కూడా ఆయన కలుసుకున్నారు.

## రాష్ట్రీయం

**జులై 14 - జులై 20**

- తెలుగుదేశం పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు.
- సింగిల్ మేజర్ డిగ్రీ నుంచి కొత్త సింగిల్ మేజర్ డిగ్రీ విధానంలోకి మారేందుకు ఏపీ డిగ్రీ కాలేజీలకు ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలు జారీచేసింది.
- రాష్ట్రంలో 2029 నాటికి పేదరికం లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నామని.. పీ-4 ఆ దిశగా చేపట్టిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
- ఆరోగ్యశాఖ మంత్రి నేతృత్వంలో రక్తమార్పిడి మండలిని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో 10 లక్షలకుపైగా జనాభా గల నగరాల కేటగిరీలో హైదరాబాద్ జాతీయ స్థాయిలో ఆరో ర్యాంకు సాధించింది.



- రవాణా శాఖ **సారథి** సేవలు ఈ నెల 25న ప్రారంభిస్తారు. ఈ సేవలు అందుబాటులోకి వస్తే స్లాట్ బుక్ చేసుకొని ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో లెర్నర్స్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ (ఎల్ఎల్ఆర్) టెస్ట్‌లో పాల్గొనవచ్చు. డ్రైవింగ్‌లైసెన్స్‌లో చిరునామా మార్పు, ఇతర సేవలూ సులువుగా పొందవచ్చు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ పరివాహన్ పోర్టల్‌తో రాష్ట్ర రవాణా శాఖ వివరాలు అనుసంధానం చేస్తున్నారు.

## జాతీయం

**జులై 14 - జులై 20**

- ఆకాశ్ ప్రైమ్ మిసైల్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. దీనిని లద్దాఖ్‌లో పరీక్షించారు. 4,500 మీటర్ల ఎత్తులో పని చేసే విధంగా దీనిని రూపొందించారు. రెండు అత్యంత వేగవంతమైన గగనతల లక్ష్యాలను ఆకాశ్ ప్రైమ్ విజయవంతంగా ధ్వంసం చేసింది. షార్ట్ రేంజ్ బ్యాలిస్టిక్ మిసైల్స్ పృథ్వి-2. అగ్ని-1లను కూడా భారత్ విజయవంతంగా పరీక్షించింది.
- దేశంలో అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో వరుసగా ఎనిమిదోసారి ఇండోర్ మొదటిస్థానంలో నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబై మహా నగరం నిలిచాయి.




- బంగారం స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యా రావుకు ఏడాదిపాటు జైలు శిక్ష విధిస్తూ అడ్వైజరీ బోర్డ్ ఉత్తర్వులు జారీచేసింది.
- రష్యాతో ఇంధన ఒప్పందంపై అభ్యంతరాలు తెలుపుతూ నాటో చీఫ్ మార్క్ రుట్టే చేసిన వ్యాఖ్యలపై భారత్ మండిపడింది. రష్యాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకునే దేశాలపై వంద శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని హెచ్చరించడాన్ని భారత విదేశాంగ మీడియా ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తప్పుబట్టారు. ద్వంద్వ ప్రమాణాలను పాటించడం సరికాదని పశ్చిమా దేశాలను జైస్వాల్ హెచ్చరించారు.



- నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాడు. పీఓకేలోని గిల్జిత్ బల్టిస్థాన్ అనే ప్రాంతంలో అతడి కదలికల్ని భారత నిఘా వర్గాలు గుర్తించాయి.
- కొవిడ్-19 ఇన్ఫెక్షన్, కొవిడ్ టీకాలకు నాడీ సంబంధ సమస్యలకు సంబంధం ఉన్నట్లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ తెలిపింది.
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం ప్రార్థనలో భగవద్గీత శ్లోకాల పారాయణాన్ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తప్పనిసరి చేసింది.
- 'ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి ఏటా 24 వేల కోట్లరూపాయలు కేటాయించారు.
- ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను పార్లమెంట్‌లో
- కేరళ లో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాప్తి చెందింది.
- యాక్సియమ్-4 మిషన్ విజయవంతమైంది. భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణం నుంచీ విజయవంతంగా భూమిని చేరుకున్నాడు. స్పేస్ స్టేషన్‌లో శుభాన్షు శుక్లా ఆస్ట్రోనాట్ నికోల్ అయర్స్‌చే హెయిర్ కటింగ్ చేయించుకున్నాడు.
- ముంబై లో బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను ప్రారంభించింది.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మారథానర్ 114 ఏండ్ల దిగ్గజ మారథాన్ రన్నర్ ఫౌజాసింగ్ ఒక రోడ్డు ప్రమాదంలో మరణించారు.
- రేబిస్‌తో మన దేశంలో ఏటా 5,700 మందికిపైగా మరణిస్తున్నారని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పేర్కొంది.
- నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) చైర్‌పర్సన్‌గా డాక్టర్ అభిజాత్ సేఠ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది.

## విద్య, ఉద్యోగ సమాచారం




**SBI ప్రిలిమినరీ పరీక్షలు ఆగస్టులో....**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2025 సంవత్సరానికి ప్రొబేషనరీ ఆఫీసర్ 2025 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఆన్‌లైన్ దరఖాస్తులు జులై 14, 2025వ తేదీతో ముగిశాయి. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 541 పీఓ పోస్టులను భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు సంబంధించి ప్రిలిమినరీ పరీక్షలు ఆగస్టు 2, 4, 5 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. అభ్యర్థులు ఈ కింది వెబ్ సైట్ లింక్ https://sbi.co.in/web/careers/current-openings ద్వారా పరీక్ష షెడ్యూల్, ఇతర వివరాలను చెక్ చేసుకోవచ్చు.

**ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు రాత పరీక్ష తేదీ**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) మొత్తం 691 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష తేదీలను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. రాత పరీక్షను సెప్టెంబర్ 7వ తేదీన నిర్వహించనున్నారు. ఈ పరీక్షను ఆఫ్‌లైన్ విధానంలో అంటే పెన్, పేపర్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నారు.

స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ ఓఎంఆర్ బేస్డ్), మెయిన్స్ ఎగ్జామినేషన్, నడక/మెడికల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియేన్సీ టెస్ట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. స్క్రీనింగ్ టెస్ట్ సెప్టెంబర్ 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఇప్పటికే ఈ పోస్టులకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఆగస్టు 5, 2025వ తేదీతో దరఖాస్తులు ముగుస్తాయి. జనరల్ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు రూ.250, ఎగ్జామినేషన్ ఫీజు రూ.80 కలిపి మొత్తం 330 చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీ/ఎక్స్‌సర్వీస్‌మెన్, నిరుద్యోగ యువత తదితరులకు ప్రాసెసింగ్ ఫీజు



రూ.250 మాత్రమే చెల్లించాలి. వీరికి ఎగ్జామినేషన్ ఫీజు రూ.80 నుంచి మినహాయింపు వర్తిస్తుంది.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే పురుష అభ్యర్థులు కనీసం 163 సెం.మీ ఎత్తు, మహిళలు కనీసం 150 సెం.మీ ఎత్తు కలిగి ఉండాలి. ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులకు బోనస్ మార్కులు కలుస్తాయి. అభ్యర్థుల వయోపరిమితి 2025 జులై 1 నాటికి తప్పనిసరిగా 18 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాల వరకు వయస్సులో సడలింపు ఉంటుంది.

**ACIO గ్రేడ్-2 ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీ**

భాతర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖకి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ (ACIO) గ్రేడ్-2 ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 3,717 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ (ACIO) గ్రేడ్-II/ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించి షార్ట్ నోటీస్ తాజాగా విడుదలైంది. సంబంధించిన విద్యార్హత, వయోపరిమితి, జీతం, దరఖాస్తు ప్రక్రియ తదితర వివరాలతో కూడిన పూర్తి నోటిఫికేషన్‌ను జులై 19వ తేదీ ఐబీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచింది.

**కేటగిరీల వారీగా ఖాళీల వివరాలు..**

జనరల్ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 1,537
ఓబీసీ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 946
ఎస్సీ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 566
ఎస్టీ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 226
ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 442

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. అలాగే కంప్యూటర్ స్కిల్స్ కూడా ఉండాలి. అభ్యర్థుల కనీస వయసు 18 ఏళ్ల నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు జులై 19, 2025వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో జరుగనుంది. టైర్-1 పరీక్ష (ఆబ్జెక్టివ్ టైప్), టైర్-2 (డిస్క్రిప్టివ్ టైప్), ఇంటర్వ్యూ ఉంటుంది. ఈ మూడు దశల్లో ప్రతిభకనబరచిన వారికి ఇంటెలిజెన్స్ బ్యూరోలో ఉద్యోగ అవకాశం లభిస్తుంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.44,900 నుంచి రూ.1,42,400 వరకు జీతంగా చెల్లిస్తారు. అలాగే ఇతర అలవెన్సులు, సదుపాయాలు కూడా కల్పిస్తారు. ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

**ఎన్‌సీసీ కేడెట్లకు గరిష్ఠంగా 15 శాతం గ్రేస్ మార్కులు**

ఎన్‌సీసీ ఈవెంట్లలో అవార్డులు సాధించిన అభ్యర్థులకు డిప్లొమా, యూజీ, పీజీ కోర్సుల్లో 1 శాతం కోటా సీట్ల భర్తీకి ఆంధ్రప్రదేశ్ సర్కార్ అనుమతి ఇచ్చింది. సాంకేతిక ఉన్నత విద్య, వ్యవసాయ, పశుసంవర్ధక-పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల్లోని అన్ని డిప్లొమా, యూజీ, పీజీ కోర్సులకు ఇది వర్తిస్తుంది. ఆయా కోర్సుల ప్రవేశాల్లో ఎన్‌సీసీ కేడెట్లకు ప్రవేశ పరీక్షల్లో 15 శాతం వరకు గ్రేస్ మార్కులను కలపనున్నారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కులకు ఈ గ్రేస్ మార్కులు ఇస్తారు. ఇక ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సుల్లోనూ ఎన్‌సీసీ కేడెట్లకు ప్రవేశపరీక్షల్లో 15 శాతం గ్రేస్ మార్కులు కలుపుతారు.